# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం


విద్యార్థులతో డీఎస్పీ, సీఐ, ఎస్సైలు

- డీఎస్పీ వెంకటేశ్వర్లు

కల్వకుర్తి రూరల్, జనవరి 26 : రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రమాదాల నివారణకు సమిష్టిగా కృషి చేద్దామని డీఎస్పీ వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో మానవత ఫౌండేషన్ పోలీస్‌శాఖ మీ టీవీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి డీఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలపైన ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. వాహనదారులు సీట్‌బెల్ట్, హెల్మెట్‌లను తప్పనిసరిగా ధరించాలని మద్యం తాగి వాహనాలను నడపవద్దన్నారు. రోడ్డు ప్రమాదాలపైన విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో సీఐ నాగార్జున, ఎస్సైలు మాధవరెడ్డి, రాంచందర్‌జీ, వైద్యులు శరత్, సందీప్, సదానందంగౌడ్ తదితరులు ఉన్నారు.

## యూనియన్ నాయకులు విమర్శలను మానుకోవాలి

వెల్దండ, జనవరి 26 : 327 యూనియన్ నాయకులు 1104 యూనియన్ నాయకులపై అవాకులు చవాకులు పేల్చడం మానుకోవాలని 1104 యూనియన్ డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అకారణంగా తోటి ఉద్యోగి రాఘవేందర్‌గౌడ్‌పై అభాండాలు వేస్తూ విమర్శలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు లష్కర్, యాదయ్య, రామకృష్ణ, శ్రీనువాసులు, సాంబశివుడు, రామకృష్ణ, నగేశ్, రవి తదితరులు ఉన్నారు.

## డప్పు మొదటి చాటింపు మీడియా


మాట్లాడుతున్న అబ్దుల్లాఖాన్

- మార్క్సిస్టు ఉపాధ్యాయులు అబ్దుల్లాఖాన్

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 26 : ఈ సమాజానికి డప్పే మొదటి మీడియా అని అన్నీ పోరాటాలకు డప్పే చాటింపని ఆ డప్పుకు న్యాయం జరగాలని మార్క్సిస్టు ఉపాధ్యాయులు అబ్దుల్లాఖాన్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సింగిల్ విండో భవనంలో జరిగిన దండోరా కవి గాయక సభకు సామాజిక ఉద్యమకారులు కవి కాశన్న సభాధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుకు సమ్మతమేనని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెయ్యిగొంతులు లక్ష డప్పులు చారిత్రక కార్యక్రమానికి మద్దతుగా దండోరా కవి గాయక సభకు ముఖ్యఅతిథిగా హాజరైన అబ్దుల్లాఖాన్ మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ కవి దేవదానం, బాలస్వామి, సుబ్బయ్య, వహీద్‌ఖాన్, తిరుపతయ్య, దేవరాజు, దినకర్, యోగానందం, మల్లయ్య, నాగయ్య, అర్కల రాజేశ్, కృష్ణయ్య, విజయ్‌కాంత్, లక్ష్మణ్, చిన్నకొత్తపల్లి నరసింహ, కోళ్ల కుర్మయ్య పాల్గొన్నారు.

### ఆర్మీ జవాన్‌కు ఘన నివాళి

చారకొండ, జనవరి 26 : మండలంలోని బోడబండతండాకు చెందిన ఆర్మీ జవాన్ మహిపాల్‌నాయక్ విగ్రహం వద్ద జెడ్పీ వైస్ మాజీచైర్మన్ బాలాజీసింగ్ ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించారు.

### బాధిత కుటుంబాల పరామర్శ

కల్వకుర్తి, జనవరి 26 : బాధిత కుటుంబాలను ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్ , బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్ పరామర్శించారు. తోటపల్లికి చెందిన ముగ్గురు రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందారు. బాధిత కుటుంబాలను వెంకటేశ్ ఓదార్చారు. కార్యక్రమంలో సూర్యప్రకాశ్‌రావు, బీఆర్‌ఎస్ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు మధు, బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు గణేశ్, మాజీఎంపీటీసీ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

చారకొండ, జనవరి 26 : మండలంలోని జూపల్లిలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నిరంజన్ పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా శ్రీశైలం

వంగూరు, జనవరి 26 : ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా మండలంలోని ఉమ్మాపూర్ గ్రామానికి చెందిన అంకూరి శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని వైవీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జిల్లా అధ్యక్షుడు ఖాసీం, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేశ్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

### వన్‌టైం సెటిల్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కోడేరు, జనవరి 26 : సింగిల్‌విండోలో దీర్ఘకాలిక రుణాలుపొందిన రైతులకు వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ఫిబ్రవరి 15వరకు రుణాలను మాఫీ చేస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విండోచైర్మన్ చిన్నారెడ్డి సూచించారు. సమావేశంలో విండోవైస్ చైర్మన్ శివుడు, డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, సీఈవో జయప్రకాశ్‌రెడ్డి ఖాజ తదితరులు పాల్గొన్నారు.

### బ్యాగులు పంపిణీ

కొల్లాపూర్, జనవరి 26 : మండలంలో సింగోటం గ్రామంలో ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు భూపేశ్‌సాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కిరణ్‌కుమార్ నర్సింహా, హెచ్‌ఎం గోవింద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### ఆర్థికసాయం అందజేత

వెల్దండ, జనవరి 26 : మండల కేంద్రానికి చెందిన బిట్టు మహేశ్, వెంకటయ్య, యాదగిరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేలచొప్పున నగదును బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నిరంజన్ ఉన్నారు.

### ఫిబ్రవరిలో సగరుల భారీ బహిరంగ సభ

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 26 : నాగర్‌కర్నూల్ జిల్లాలో సగర సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పరి శేఖర్ సాగర్ హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 16న సగరులు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

### మార్కెట్ విధానాన్ని విరమించుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 26 : బీజేపీప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా, ఏఐకేఎస్, కార్మిక సంఘాల పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ క్రాస్‌రోడ్డు నుంచి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

### కొల్లాపూర్ మున్సిపాలిటీ పాలకమండలికి వీడ్కోలు

కొల్లాపూర్ రూరల్, జనవరి 26 : కొల్లాపూర్ మున్సిపాలిటీ పాలక మండలి ఆదివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కమిషనర్ శ్రీనివాస్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమ్య , వైస్‌చైర్మైన్ మహమూద్‌బేగం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


నాగర్‌కర్నూల్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండావిష్కరణ చేస్తున్న కలెక్టర్ సంతోష్, చిత్రంలో ఎస్పీ రఘునాథ్

# గణతంత్ర సంబురం

- వాడవాడలా రెపరెపలాడిన జాతీయజెండా
- అలంరింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

*జిల్లాలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ సంతోష్ జెండా ఎగుర వేసి మాట్లాడారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే భారత దేశం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిందని కలెక్టర్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ అన్నారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రైవేట్ పాఠశాలలో, స్వచ్ఛంద సంస్థలు జెండా పండుగ నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొని కార్యాలయాల వద్ద జెండా ఎగురవేశారు.*

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 26


నాగర్‌కర్నూల్‌లో విద్యార్థుల విన్యాసాలు


కందనూల్‌లో విద్యార్థుల విన్యాసాలు


కందనూలో విద్యార్థుల విన్యాసాలు


బిజినేపల్లి తాసీల్దార్ కార్యాలయంలో


కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయంలో..


కోడేరు విండో కార్యాలయం వద్ద..


ఈగలపెంటలో జెండావిష్కరిస్తున్న చీఫ్ ఇంజినీర్ రామసుబ్బారెడ్డి


బల్మూరులో తాసీల్దార్ కార్యాలయంలో..


పెద్దకొత్తపలి తాసీల్దార్ కార్యాలయంలో..


వెల్దండ సింగిల్‌విండో కార్యాలయం వద్ద ..


కల్వకుర్తిలో చిన్నారుల నృత్యాలు


ఉప్పునుంతలలో జెండా ఎగురవేస్తున్న తాసీల్దార్ ప్రమీల


ఊర్కొండ ఎంపీడీవో కార్యాలయంలో...


నాగర్‌కర్నూల్‌లో పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల విన్యాసాలు


జిల్లా కేంద్రంలో గ్రామ దేవతల రూపంలో..


జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు


పరేడ్‌గ్రౌండ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్పీ


కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి.


చారకొండలో ఎంపీడీవో కార్యాలయంలో..


బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో..


పెద్దముద్దునూర్‌లో 100అడుగుల జాతీయ జెండాతో విద్యార్థుల ప్రదర్శన

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

## అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు

- మంత్రి జూపల్లి కృష్ణారావు

కోడేరు జనవరి 26; ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందజేస్తామని మంత్రిజూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మండలంలోని పసుపుల గ్రామంలో ఇందిరమ్మఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా,కొత్త రేషన్‌కార్డుల పథకాలను కలెక్టర్ సంతోష్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీఎంపీపీలు రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

**అర్హులకు పథకాలు : ఎమ్మెల్యే**

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 26 : అర్హులకు పథకాలు అందుతాయని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దాపూర్ పథకాల ప్రారంభోత్సవంలో మాట్లాడారు.

**కల్వకుర్తిలో..**

కల్వకుర్తి, జనవరి 26 : మండలం రఘుపతిపేటలో పథకాలను ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో ఆర్డీవో శ్రీను, తాసీల్దార్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

**అర్హులకు ఇల్లు మంజూరు: కలెక్టర్**

ఉప్పునుంతల, జనవరి 26 : ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణలు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రాష్ట్రంలో రెండో ఇందిరమ్మ మోడల్‌హౌస్‌ను కలెక్టర్,ఎమ్మెల్యే ప్రారంభించారు.


ఇండ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న మంత్రి

**ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే**

వంగూరు, జనవరి 26 : అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని మిట్టసదగోడు గ్రామంలో ఆదివారం ప్రజాసంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు.

### ఆరు పథకాలు ఏమయ్యాయి
**ఇప్పలపల్లిలో మహిళల ప్రశ్నలు**

తిమ్మాజిపేట,జనవరి 26 : ఆరు పథకాలు ప్రకటించారు. అవి ఏమయ్యాయి, ఇప్పుడు అరకోరగా పంపిణీ చేస్తున్నారంటూ ఇప్పలపల్లిలో మహిళలు అధికారులను ప్రశ్నించారు. ఆదివారం నాలుగు పథకాలను మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో అధికారులు లబ్ధిదారులను అందజేశారు. సమావేశానికి వచ్చిన కొందరు మహిళలు పథకాల గురించి ప్రశ్నించారు. ఇప్పుడు నాలుగు పథకాలు ఇస్తున్నారు, అవి అందరికి కాదని మండిపడ్డారు. తమకు అర్హత ఉన్న రేషన్‌కార్డులు రాలేదని, ఇందిరమ్మ ఇండ్లు లేవని మహిళలు వాపోయారు. అక్కడే ఉన్న గ్రామానికి చెందిన నాయకులు మహిళలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే శనివారం రాత్రి అధికారుల విడుదల చేసిన లిస్ట్‌కు,ఆదివారం ఇచ్చిన దానికి తేడా ఉండటం గమనార్హం.

కా ర్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమేశ్, ఎంపీడీవో లక్ష్మీదేవి, తాసీల్దార్ రామకృష్ణయ్య, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.